Press note :-
*పత్రికా ప్రకటన*

*ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల –2025-26  ఆరో తరగతి ప్రవేశాల మెరిట్ లిస్ట్ విడుదల* - *ప్రిన్సిపాల్ వీర్ సింగ్*

2025–26 విద్యా సంవత్సరానికి సంబంధించి ఆంధ్రప్రదేశ్లో ని28 ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో  ఆరో తరగతి ప్రవేశాల కోసం నిర్వహించిన ప్రవేశ పరీక్ష మెరిట్ లిస్ట్ మరియు విద్యార్థులు ఎంపికైన పాఠశాలల వివరాలను ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయ సంస్థ అధికారిక వెబ్సై    (https://twreiscet.apcfss.in/) లో పొందుపరిచినది అని గుమ్మ లక్ష్మీపురం ఏకలవ్య పాఠశాల ప్రిన్సిపాల్ వీర్ సింగ్ తెలిపారు.

అందువల్ల విద్యార్థులు/ తల్లిదండ్రులు తమ మెరిట్ స్థితిని మరియు ఏ పాఠశాలకు ఎంపికయ్యారో వెబ్సైట్ ద్వారా తెలుసుకోవచ్చు. ఎంపికైన విద్యార్థులు, తగిన ఒరిజినల్ ధ్రువపత్రాలతో  2025 ఏప్రిల్ 21వ తేది నుండి 30వ తేది లోపు(ఉదయం 9.గం నుండి మధ్యాహ్నం 1. గం " ల లోపు) ఆయా ఎంపికైన పాఠశాలలో హాజరై నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని, తరువాత గడువు పొడిగించబడదు. సీటు రద్దు  కాకుండా ఉండాలంటే ఈ గడువు లోపు విద్యార్థులు తప్పనిసరిగా పాఠశాలకు వెళ్లి  ఈ క్రింది పేర్కొన్న ధ్రువీకరణ పత్రాలను సమర్పించాలని పత్రికా ప్రకటన విడుదల చేశారు.

(అ) విద్యార్థి మరియు తల్లిదండ్రుల ఆధార్ కార్డు,
(ఆ) కుల ధృవీకరణ పత్రం,
(ఇ) నివాసస్థల ధృవీకరణ పత్రం,
 (ఈ) రేషన్ కార్డ్,
(ఉ) దివ్యాంగులైన విద్యార్థులు సంబంధిత ధృవీకరణ పత్రం,
(ఊ) పైన 11వ పాయింట్ నందు చెప్పిన కేటగిరీలకు చెందిన విద్యార్థులు సంబంధిత ధృవీకరణ పత్రాలు
(ఎ) స్టడీ సర్టిఫికేట్
, (ఏ) పుట్టిన తేది ధృవీకరణ పత్రం
 (ఐ) జాతీయ, రాష్ట్ర స్థాయి క్రీడలలో పాల్గొన్న ధృవీకరణ పత్రం(తప్పనిసరి కాదు),
(ఒ) పాస్ పోర్ట్ సైజు ఫోటోలు 4

 (ఓ) : ఇన్ కమ్( ఆదాయ) సర్టిఫికెట్ (తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ: 1,00,000 /- దాటకుండా ఉండాలి.)
(GO.MS No:229 Dated 23-06-2017) ప్రకారం వైట్ రేషన్ కార్డు ఉన్నవారు ఆదాయపత్రం పెట్టవలసిన అవసరం లేదు

--